


# నిర్లక్ష్యము

**మూలవాక్యము:**

**హెబ్రీ 12:2** మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు (మూలభాషలో సేనాధిపతియు) దానిని కొనసాగించు వాడునైన యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్య పెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.

**ముందుమాట:**

**లక్ష్యము** అనగా జాగ్రత తీసుకోవటం. **నిర్లక్ష్యము** అనగా లెక్క చేయక పోవటం. మనం వేటిని లక్ష్యపెట్టవలెనో వాటినే నిర్లక్ష్యం చేస్తున్నాం. వేటిని నిర్లక్ష్యం చేయవలెనో వాటిని లక్ష్యపెడుతున్నాం. మనము వేటిని నిర్లక్ష్యము చేయవలెనో పరిశుద్ధ గ్రంధం నుండి ధ్యానం చేసుకుందాం.

1. **యెహోవాను నిర్లక్ష్యము చేయకూడదు.**

   **సంఖ్యా 11:20** ఒక నెల దినముల వరకు, అనగా అది మీ నాసిక రంధ్రములలో నుండి వచ్చి మీకు అసహ్యము పుట్టు వరకు దానిని తిందురు; ఏలయనగా మీరు మీ మధ్య నున్న యెహోవాను నిర్లక్ష్యము చేసి ఆయన సన్నిధిని ఏడ్చి ఐగుప్తులో నుండి యెందుకు వచ్చితిమనుకొంటిరి.

2. **యెహోవా నామమును నిర్లక్ష్యపెట్టకూడదు.**

   **మలాకీ 1:6** కుమారుడు తన తండ్రిని ఘనపరచును గదా, దాసుడు తన యజమానుని ఘనపరచును గదా; నా నామమును నిర్లక్ష్యపెట్టు యాజకులారా, నేను తండ్రినైతే నాకు రావలసిన ఘనత ఏమాయెను? నేను యజమానుడనైతే నాకు భయపడువాడెక్కడ ఉన్నాడు? అని సైన్యములకధిపతియగు యెహోవా మిమ్ము నడుగగా ఏమి చేసి నీ నామమును నిర్లక్ష్యపెట్టితిమని మీరందురు.

3. **ధర్మశాస్త్రమును నిర్లక్ష్యపెట్టకూడదు.**

   **యెషయా 5:24** సైన్యములకధిపతియగు యెహోవా యొక్క ధర్మశాస్త్రమును నిర్లక్ష్యపెట్టుదురు. ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుని వాక్కును తృణికరించుదురు. కాబట్టి అగ్ని జ్వాల కొయ్యకాలును కాల్చివేయునట్లు ఎండిన గడ్డి మంటలో భస్మమగునట్లు వారి వేరు కుళ్లిపోవును. వారి పువ్వు ధూళివలెపైకి ఎగిరిపోవును.

**4. విశ్రాంతి దినమున నిర్లక్ష్యపెట్టకూడదు:-**

**నెహెమ్యా 13:17,18** అంతట యూదులు ప్రధానులను నేనెదురాడి విశ్రాంతి దినమును నిర్లక్ష్యపెట్టి మీరెందుకు ఈ దుష్కార్యమును చేయుదురు?

మీ పితరులును ఇట్లు చేసి దేవుని యొద్ద నుండి మన మీదికిని యీ పట్టణస్థుల మీదికిని కీడు రప్పింపలేదా? అయితే మీరు విశ్రాంతి దినమును నిర్లక్ష్యపెట్టి ఇశ్రాయేలీయుల మీదికి కోపము మరి అధికముగా రప్పించుచున్నారని చెప్పితిని.

**5. తల్లిని నిర్లక్ష్యము చేయకూడదు:-**

**సామె 23:22** నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశమును అంగీకరించుము నీ తల్లి ముదిమియందు ఆమెను నిర్లక్ష్యము చేయకుము.

**6. తండ్రిని నిర్లక్ష్యము చేయకూడదు:-**

**మీకా 7:6** కుమారుడు తండ్రిని నిర్లక్ష్య పెట్టుచున్నాడు, కుమార్తె తల్లి మీదికిని కోడలు అత్త మీదికిని లేచెదరు, ఎవరి ఇంటి వారు వారికే విరోధులగుదురు.

**తల్లిదండ్రులను నిర్లక్ష్య పెట్టువానికి ప్రతిఫలము:-**

**ద్వితీ 27:16** తన తండ్రినైనను తన తల్లినైనను నిర్లక్ష్యము చేయువాడు శాపగ్రస్తుడని చెప్పగా ప్రజలందరు ఆమేన్ అనవలెను.

**7. గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేయకూడదు:-**

**హెబ్రీ 2:3** ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై,

**8. ప్రవచించుటను నిర్లక్ష్యపెట్టకూడదు:-**

**1 థెస్స 5:20** ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి.

**ముగింపు:**

మూల వాక్యంలో మనం చదివిన రీతిగా క్రీస్తు తన ఎదుట ఉంచబడిన ఆనందం కొరకు అవమానమును నిర్లక్ష్య పెట్టాడు. సిలువను సహించాడు.

నేటి రోజుల్లో అందరు ఘనతనే కోరుకుంటున్నారు. సహించటం నేర్చుకోవట్లేదు. మీ సహనము సకల జనములకు తెలియబడనియ్యుడి అంటే మన కోపం, ప్రతాపం అందరికి చూపిస్తున్నాం. జాగ్రత్త. క్రీస్తుకు సాక్ష్యులుగా జీవించండి.ం

నింద, అవమానం, కన్నీళ్లు, కష్టం, వ్యాధి, బాధ, ఇరుకు, ఇబ్బంది, చీత్కారము, లాంటి వాటిని మనం నిర్లక్ష్య పెట్టి క్రీస్తు బిడ్డలని ఋజువు చేసుకుందాం...

**అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకు అనుగ్రహించును గాక. ఆమేన్...**